ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం: 32.0 కనిష్ఠం: 18.0
ANDHRAJYOTHY 5
మహబూబ్‌నగర్
జిల్లా వార్తలు
సోమవారం 19 ఫిబ్రవరి 2024



రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జడ్చర్ల, ఫిబ్రవరి 18: జడ్చర్ల నుంచి గంగాపురం వెళ్లే దారిలో కారు, బైకు ఢీ కొన్న సంఘటనలో చికిత్స పొందుతూ భూత్పూర్ మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన బిజిలి శివకుమార్ (21) మృతి చెందాడు. ఇదే సంఘటనలో మరొకరు గాయపడ్డారు. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. బిజిలి శివకుమార్, చాపల శివకుమార్‌లు ద్విచక్రవాహనంపై శనివారం సాయంత్రం గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లి తిరిగి వస్తుండగా కారు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుంచి జనరల్ ఆసుపత్రికి తరలించారు. అదే రోజు రాత్రి 11:30 గంటలకు బిజిలి శివకుమార్ మృతి చెందాడు. శివకుమార్ తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

మరోసారి.. మంటలు

- నల్లమలలోని దోమలపెంట రేంజ్ పరిధిలో మంటలను అదుపులోకి తెచ్చిన సిబ్బంది
- మళ్లీ వజ్రాల మడుగు సమీపంలో రాజుకున్న అగ్గి
- మంటలు ఆర్పుతుండగా ఫైర్ వాచర్ కాలికి గాయం



నల్లమలలో చెలరేగుతున్న మంటలు



మంటలను ఆర్పుతున్న అటవీ సిబ్బంది

దోమలపెంట, ఫిబ్రవరి 18: నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలోని అమ్రాబాద్ అభయారణ్యంలో మూడు రోజులుగా మంటలు చెలరేగుతున్నాయి. గురువారం దోమలపెంట రేంజ్ పరిధిలోని తాటిగుండాల సెక్షన్‌లో తిమ్మారెడ్డి బైలు, దూబోడు, తాటిగుండాల, వజ్రాలమడుగు కృష్ణానది ఒడ్డు వరకు అడవికి నిప్పంటుకొని సుమారు వందల హెక్టార్ల విస్తీర్ణం తగులబడింది. మూడు రోజుల నుంచి అటవీశాఖ అధికారులు, టైగర్ ట్రాకర్లు, ఫైర్ వాచర్లు 20 మందికి పైగా కష్టపడి మంటలను అదుపు చేశారు. వజ్రాల మడుగు సమీపంలో మంటలు శనివారం మరోసారి అంటుకున్నాయి. ఇక్కడ కొండలు, లోయ ప్రాంతాలు ఉన్నందున్న మంటలను అదుపు చేసేందుకు చాలా ఇబ్బంది అవుతోందని అటవీశాఖ సిబ్బంది వాపోతున్నారు. మంటలు ఆర్పే క్రమంలో సార్లపల్లి గ్రామానికి చెందిన ఫైర్ వాచర్ పోతయ్య కాళ్లకు మంటలు అంటుకుని బొబ్బలు వచ్చాయి. అతన్ని అధికారులు ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. ప్రతీ సంవత్సరం గాలి



మంటల వేడికి ఫైర్ వాచర్‌కు కాలుకు అయిన గాయం

సంపర్కం ద్వారా మొలిచే లక్షలాది మొక్కలు అడవులు అంటుకోవడం వలన కాలి బూడిదవుతున్నాయని, దాంతో వేగంగా పరుగెత్తలేని జంతువులు, అరుదైన పక్షులు అగ్నిలో ఆహుతవుతున్నాయని కొందరు అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

రక్షణ చర్యలు చేపడుతాం

మూడు రోజులుగా అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగుతున్నది వాస్తవమే. మా సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నాం. అడవులకు నిప్పు పెట్టకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తాం. అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలి. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అడవికి నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.

- గురుప్రసాద్, దోమలపెంట రేంజర్

పీయూ వీసీ పోస్టుకు 159 దరఖాస్తులు



పాలమూరు యూనివర్సిటీ

- గతంతో పోలిస్తే పెరుగుదల
- బీఆర్‌ఏవోయూ, వోయూ తర్వాత ఎక్కువ అప్లికేషన్లు
- సీఎం సొంత జిల్లా కావడంతో అధిక నిధులు వస్తాయనే..

పాలమూరు యూనివర్సిటీ, ఫిబ్రవరి 18: పాలమూరు యూనివర్సిటీ వీసీ పోస్టుకు అత్యధికంగా 159 దరఖాస్తులు వచ్చాయి. బీఆర్‌ఏ ఓయూ, ఓయూ తర్వాత పాలమూరు వర్సిటీకే అధిక దరఖాస్తులు రావడం గమనార్హం. తెలంగాణలోని యూనివర్సిటీల వీసీల భర్తీకి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మరో మూడు నెలల్లో వర్సిటీలకు నూతన వీసీలు రానున్నారు. అందుకోసం గత జనవరి 28వ తేదీ నుంచి నుంచి ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించారు. అందులో భాగంగా పాలమూరు యూనివర్సిటీ వీసీ పోస్టుకు 159 దరఖాస్తులు వచ్చాయి. ఉస్మానియా యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీలతో పాటు ఇతర ఇతర వర్సిటీలలో పని చేస్తున్న ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రొఫెసర్లు ఈ పదవి కోసం పోటీ పడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం పని చేస్తున్న వీసీతో పాటు గతంలో పని చేసిన ఇద్దరు మాజీ వీసీలు, ముగ్గురు మాజీ రిజిస్ట్రార్లు, మరో ఇద్దరు ప్రొఫెసర్లూ దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. అత్యధికంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు దరఖాస్తు చేసుకున్నారని సమాచారం. తెలంగాణలోని 10 యూనివర్సిటీలలో అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ పదవికి అత్యధికంగా 208 మంది దరఖాస్తు చేసుకోగా, ఉస్మానియా యూనివర్సిటీకి 193 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వత పీయూకు అధికంగా 159 మంది దరఖాస్తులు చేసుకున్నారు. 2021లో పీయూ వీసీ పదవికి 122 దరఖాస్తులు రాగా.. ఈ ఏడాది పోటీ పెరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో అభివృద్ధికి అధిక నిధులు వస్తాయని, మంచి గుర్తింపు వస్తుందనే ఆలోచనతో ఎక్కువ మంది ప్రొఫెసర్లు మిగతా యూనివర్సిటీలకు దరఖాస్తులు చేస్తూనే, పీయూకూ దరఖాస్తు చేసుకున్నారని తెలుస్తోంది. ఎక్కువ మంది మొదటి ప్రాధాన్యతగా పీయూ వీసీ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. వీసీ పదవి దక్కించుకోడం కోసం ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రొఫెసర్లు గట్టి ఫైరవీలు చేస్తున్నట్లు సమాచారం.

పంటసాగు.. లెక్క పక్కా



శ్రీరంగాపూర్ మండలం డిజిటలైజేషన్‌లో భాగంగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

- క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్న ఏఈవోలు
- ఆన్‌లైన్‌లో పంట నమోదు ప్రక్రియ వేగవంతం



పంట వివరాలను నమోదు చేస్తున్న అధికారులు

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 18: రైతులు పండించిన పంట సాగు వివరాల లెక్కను వ్యవసాయ శాఖ అధికారులు పక్కాగా నమోదు చేస్తున్నారు. ఏ సర్వే నంబర్లలో యే పంట వేశారో వివరాలను సేకరించడానికి ఏఈవో (వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు)లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. వనపర్తి జిల్లా యాసంగి సాధారణ సాగు 1,25,232 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 1,21,566 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఈ నెల చివరి వరకు పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. జిల్లాలోని శ్రీరంగాపూర్ మండలాన్ని పంట నమోదులో డిజిటలైజేషన్ చేస్తూ పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. దీని ద్వారా పంట పొలాల వద్ద నిలబడితే సెల్‌ఫోన్‌లోనే సర్వే నంబర్ డిస్ ప్లే అవుతుందని, అక్కడే పంట వివరాలను నమోదు చేసేలా సాఫ్ట్‌వేర్ ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో రైతులు పండించిన పంటలను విక్రయించడానికి సులభమవుతుంది. అందుకే రైతులంతా పంటల వివరాలు నమోదు చేయించాలని అంటున్నారు.

క్లస్టర్లుగా విభజన

వ్యవసాయ భూములను ఐదు వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌గా విభజించి, రైతు వేదిక భవనాలను నిర్మించారు. ఒక్కో క్లస్టర్‌కు ఒక ఏఈవో చొప్పున 71 క్లస్టర్లకు వారిని నియమించారు. వారు పంట వివరాలు నమోదు చేస్తున్నారు. జిల్లాలోని 15 మండలాల్లో ఇప్పటి వరకు సాగు చేసిన 1,15,532 ఎకరాల పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇప్పటి వరకు 90 శాతం వివరాలు నమోదు చేయగా, ఈనెల చివరి వరకు మిగతాది పూర్తి చేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. రైతుల ఫోన్ నంబర్లను సైతం నమోదు చేస్తున్నారు. పంట వివరాలు నమోదు చేస్తుండగా ఒక రైతు సర్వే నంబర్‌లో వేరొక రైతు పంటలు వేస్తున్నట్లు కనిపిస్తోందని ఏఈవోలు చెబుతున్నారు.

పంట వివరాలు సేకరిస్తున్నాం



రైతులు పండించిన పంట వివరాలను సేకరించడానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాం. కొంతమంది రైతులకు వారసత్వంగా వచ్చిన భూమి సాగు చేసే క్రమంలో పంట సాగు చేసిన ప్రాంతం, సర్వే నెంబర్ వేరుగా చూపడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటి వరకు 90 శాతం పంట వివరాల నమోదు చేశాం. యాసంగిలో పంట సాగు లెక్క చాలా వరకు పక్కాగా వచ్చే అవకాశం ఉంది.

- బాలరాజు, ఏఈవో, మామిడిమాడ క్లస్టర్

పకడ్బందీగా నమోదు



జిల్లాలో పంటల సాగు వివరాల సేకరణ పకడ్బందీగా కొనసాగుతోంది. క్షేత్రస్థాయిలో ఏఈవోలను పంపించి పంట నమోదు చేస్తున్నాం. డిజిటలైజేషన్‌తో పంట నమోదు ప్రక్రియను పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. రాబోయే రోజుల్లో పూర్తి స్థాయిలో విస్తరించే అవకాశం ఉంది. పంటల నమోదు ఆధారంగా ఉత్పత్తులను మార్కెట్‌లో విక్రయించే అవకాశం ఉంటుంది.

- చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి అధికారి



గుబ్బడు గుండు ఎత్తే పోటీల మొదటి విజేత రంగస్వామి



ఇసుక సంచి ఎత్తే పోటీ మొదటి విజేత రంగస్వామినాయక్

బల భీములు

అయిజ, ఫిబ్రవరి 18: జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ధన్వంతరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల చివరి రోజు ఆదివారం నిర్వహించిన బరువు ఎత్తే పోటీలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొనడానికి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు వచ్చారు. గుబ్బడు గుండ్లు ఎత్తే పోటీల్లో జోగుళాంబ గద్వాల జిల్లా జులేకల్లు గ్రామానికి చెందిన రంగస్వామి 125 కిలోల గుండు ఎత్తి, ప్రథమ స్థానంలో, పచ్చర్ల గ్రామానికి చెందిన ఎండీ.సాకీర్ 123 కిలోల రాయి ఎత్తి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఇసుక సంచులు ఎత్తే పోటీల్లో కర్ణాటక దేవదుర్గకు చెందిన పరశురామ్ నాయక్ 190 కిలోల బరువు ఎత్తి ప్రథమ స్థానంలో, శారదపల్లికి చెందిన మరియప్పనాయక్ 170 కిలోల బరువు ఎత్తి ద్వితీయ స్థానంలో, సందెరాళ్లు ఎత్తే పోటీల్లో జోగుళాంబ గద్వాల జిల్లా మిట్టదొడ్డికి చెందిన ఉరుకుందు 102 కిలోల బరువు ఎత్తి ప్రథమ స్థానంలో, కర్ణాటకలోని బల్లెరకు చెందిన హనుమంతు 100 కిలోల బరువు ఎత్తి ద్వితీయ స్థానంలో నిలిచారు. దొబ్బుడు గుండ్లు ఎత్తే పోటీల్లో జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లాల్‌బాష 160 కిలోల బరువు ఎత్తి ప్రథమ స్థానంలో నిలవగా, రాజోళి మండలం పచ్చర్లకు చెందిన ఉపేంద్ర 130 కిలోల రాయి ఎత్తి ద్వితీయ స్థానంలో నిలిచారు.



దొబ్బుడు గుండు ఎత్తే పోటీ మొదటి విజేత లాల్‌బాషా



సందెరాయి ఎత్తే పోటీ మొదటి విజేత ఉరుకుంద

కోర్కెలు తీర్చే జములమ్మ

- రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- అదే రోజు పుట్టినిల్లు గుర్రంగడ్డకు ఎద్దుల బండి
- మరుసటి రోజు మెట్టినింటికి అమ్మవారు
- 24వ తేది పౌర్ణమికి ప్రత్యేక ఏర్పాట్లు



జములమ్మ ఆలయం

గద్వాల ఫిబ్రవరి 18: నడిగడ్డ భక్తుల కొంగు బంగారం జములమ్మ దేవత బ్రహ్మోత్సవాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. పుట్టినిల్లు దీవి గ్రామం గుర్రంగడ్డ నుంచి అమ్మవారిని తీసుకొచ్చేందుకు మంగళవారం ఎద్దుల బండి పోనుంది. అక్కడ ఆ రాత్రి పూజల అనంతరం తెల్లవారు జామున అమ్మవారిని తీసుకొని ఎద్దుల బండి మెట్టినిల్లు అయిన జములమ్మ దేవస్థానానికి చేరుకుంటుంది. మాఘ శుద్ధ పౌర్ణమి రోజు 24వ తేదీ ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేశారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి 70 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. అమ్మవారు జమ్మిచేడు గ్రామంలో వెలియడంతో జములమ్మ అని పేరు పెట్టుకున్నారని పురాణాలు చెబుతున్నాయి. 1983లో ఆ ప్రాంతంలో రిజర్వాయర్ రావడంతో అమ్మవారిని తరలించడానికి ప్రయత్నించి, విఫలం అయ్యారు. దీంతో అమ్మవారి ఆలయాన్ని రక్షించడానికి దాని చుట్టూ కరకట్ట నిర్మించారు.



జములమ్మ అమ్మవారు

మాఘ శుద్ధ పౌర్ణమికి..

ఏటా మాఘ శుద్ధ పౌర్ణమి ముందు మంగళవారం అమ్మవారిని సంప్రదాయ పద్ధతిలో పుట్టినిల్లు అయిన గుర్రంగడ్డ గ్రామం నుంచి ఎద్దుల బండిలో తెస్తారు. మరుసటి రోజు మెట్టినింటికి తీసుకొచ్చి పూజలు చేస్తారు. మాఘ శుద్ధ పౌర్ణమి రోజు అనగా శనివారం నుంచి ప్రతి మంగళ, శుక్రవారాల్లో అమ్మవారిని భక్తులు వేలాదిగా తరలి వచ్చి కొలుస్తారు. పౌర్ణమి రోజు గద్వాలలో స్వయంభూ లక్ష్మీ చెన్నకేశవస్వామి రథోత్సవం కూడా జరుగనుంది.

పూర్తయిన ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రూ.49 లక్షలతో ఆర్చిగేటు నుంచి రెండు వైపుల సీసీ రోడ్డును నిర్మించారు. ఆలయాలకు రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల కోసం మంచినీటి సౌకర్యం, క్యూలైన్ల ఏర్పాటు చేశారు. 30 గదులను అందుబాటులో ఉంచారు. షామియాన వేసుకొని పూజలు చేసే వారికి పరిసర ప్రాంతాలతో పాటు ప్రభుత్వం ఇచ్చిన ఐదు ఎకరాల స్థలాన్ని చదును చేసినట్లు ఆలయ చైర్మన్ కుర్వ గాయత్రీ సతీష్‌కుమార్, ఈవో పురేందర్‌కుమార్‌లు తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 35 సీసీ కెమరాలను బిగించినట్లు చెప్పారు. 50 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నట్లు రూరల్ ఎస్‌ఐ పర్వతాలు తెలిపారు. ఆర్టీసీ వారు జములమ్మ స్టేజీ వరకు ప్రత్యేక బస్సులను నడుపుతోందని ఆర్టీసీ డీఎం మంజుల తెలిపారు.

అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

అమ్మవారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం. ఆలయానికి రంగులు వేయించాం. విద్యుత్ దీపాలతో అలంకరించాం. అమ్మవారికి స్వాగతం పలికేందుకు కళాకారులు, పుట్టబొమ్మలు, పోతురాజులు, డప్పు వాయిద్యకారులను పిలిపించాం. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

- కుర్వ గాయత్రి, చైర్‌పర్సన్

విద్యుత్ చౌర్యానికి పాల్పడిన

జూనియర్ లైన్‌మన్‌పై వేటు

జడ్చర్ల, ఫిబ్రవరి 18: విద్యుత్ చౌర్యానికి పాల్పడిన జూనియర్ లైన్‌మన్ శ్రీనివాసులును అధికారులు సస్పెండ్ చేశారు. జడ్చర్ల మండలం చెర్లపల్లి జూనియర్ లైన్‌మన్ శ్రీనివాసులు.. మండలంలోని గంగాపురంలో తన ఇంటికి విద్యుత్ మీటర్‌ను ఉపయోగించకుండా నేరుగా సర్వీస్ వైరును తీసుకుని విద్యుత్‌చౌర్యానికి పాల్పడ్డాడు. గత నెల 27న విద్యుత్ చౌర్య నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించగా, దీనికి గుర్తించారు. ఏడాది పాటు విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లుగా అధికారులు గుర్తించారు. దాంతో శ్రీనివాసులుపై కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టి అనంతరం విజిలెన్స్ అధికారులు అందించిన నివేదిక ఆధారంగా అతన్ని సస్పెండ్ చేస్తూ ఈ నెల 17న ఉత్తర్వులు జారీ చేసినట్లు విద్యుత్‌శాఖ జడ్చర్ల డీఈ కృష్ణమూర్తి తెలిపారు. రూ.15,837 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. అయితే జూనియర్ లైన్‌మన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకునే అంశంలో అధికారుల జాప్యంపై పలు అనుమానాలు వెలువడ్డాయి. భూత్పూర్ మండలంలో విద్యుత్‌చౌర్యానికి పాల్పడిన లైన్‌మన్‌ను 24 గంటల వ్యవధిలోనే సస్పెండ్ చేసిన అధికారులు, శ్రీనివాసులుపై చర్యలు తీసుకోవడంలో 20 రోజుల పాటు జాప్యం చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

A VI ANAND FANTASY
From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50
PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40
Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40
Cinepolis సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10
Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30,1.30,6.30,7.30,9.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
తాక్బారి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
SVసినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
PVR ఎస్‌2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC - మహబూబాబాద్
SVC దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం
SVC శ్రీ తిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్
మమత 70 - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీ రామ సినిమాస్ - హుస్నాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
SVC విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
SVC మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట్
శ్రీ సాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
SVC వెంకటేశ్వర - ఆమనగల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
వనయాంబి - ముక్తిపాడు
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విష్ణుప్రియ మల్టిప్లెక్స్ - మిర్యాలగూడ
పద్మ ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా
శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్స్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శైలజా - వికారాబాద్
శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మరాఠ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
పద్మావతి 70 - కర్టగి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మి వెంకటేశ్వర - దేవదుర్గ

ఎర్రవల్లి చౌరస్తాలోని దుకాణాల్లో చోరీకి యత్నం

ఎర్రవల్లి,ఫిబ్రవరి 18: ఎర్రవల్లి మండల కేంద్రంలోని శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండు దుకాణాల్లో చోరీకి యత్నించినట్లు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. ఎర్రవల్లి చౌరస్తాలోని నాగరాజు జ్యూవెల్లర్స్, వెంకటేశ్వర కిరాణ దుకాణాలల్లో తాళాలు పగలగొట్టేందుకు గుర్తు తెలియని వ్యక్తులు యత్నించారు. అది సాధ్యపడకపోవడంతో వెనుదిగారు. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఓటమి గెలుపునకు నాంది

- గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరిత
- విజేత జట్టు మహబూబ్‌నగర్
- రన్నర్స్ జట్టు శంకర్ ఎలెవన్



విజేత మహబూబ్‌నగర్ జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 18 : ఓడినవారు నిరుత్సాహ చెందకుండా గెలుపు కోసం కృషి చేయాలని గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించి నప్పుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించని వారు అవుతారన్నారు. ఆదివారం స్థానిక ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో రాజీవ్ గాంధీ ఇన్విటేషన్ క్రికెటక్ టోర్నమెంట్ సీజన్-3 ముగింపు కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడాకారులకు తమవంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు స్నేహభావాన్ని కూడా పెంపొందిస్తాయన్నారు. ప్రతీ ఒక్కరు క్రీడా మైదానాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, వ్యాయామం చేయడం వల్ల శారీరక ధృడత్వం కూడా కలుగుతుందన్నారు. అనంతరం గెలుపొందిన విజేత మహబూబ్ నగర్ జట్టుకు జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య ట్రోఫీ, రూ.80వేల నగదును అందజేశారు. రన్నర్స్‌గా నిలిచి శంకర్ ఎలెవన్ జట్టులకు ట్రోఫీ, రూ.40వేల నగదు బహుమతిని అందజేశారు. టోర్నమెంట్‌లో మ్యాన్ ఆఫ్ ది సీరిస్ అవార్డును అబ్దుల్ రఫే, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రాధాకృష్ణ, బెస్ట్ బౌలర్‌గా డెవిల్, బెస్ట్ బ్యాట్స్ మెన్‌గా నితిన్ రెడ్డి, బెస్ట్ క్యాచర్ జుబేర్, బెస్ట్ టీం మోమిన్‌స్టార్ ఇసాక్ ఎలెవన్‌లకు ట్రోఫీలు అందజేశారు.

హోరాహోరీగా ఫైనల్ మ్యాచ్

రాజీవ్ గాంధీ స్మారక ఇన్విటేషన్ క్రికెక్ టోర్న మెంట్‌లో భాగంగా ఆదివారం శంకర్ ఎలెవన్- మహబూబ్‌నగర్ ఎలెవన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సీఐ టాటా బాబు టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదట బ్యాటింగ్‌కు దిగిన శంకర్ ఎలెవన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 150 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మహబూబ్‌నగర్ ఎలెవన్ జట్టు 18 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసి విజయం సాధించింది. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఓబీసీ జిల్లా చైర్మన్ నల్లారెడ్డి, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ శంకర్, నాయకులు మధుసూదన్‌బాబు, ఇసాక్, నరసింహా, నాగేం ద్రయాదవ్, తుమ్మల నరసింహులు, భాస్కర్‌యాదవ్, జమాల్, మాల శ్రీను ఉన్నారు.


చదువు, ఎన్‌సీసీని ఏకకాలంలో పూర్తి చేయాలి

పాలమూరు, ఫిబ్రవరి 18 : చదువు, ఎన్‌సీసీని ఏకకాలంలో క్రమశిక్షణతో పూర్తి చేయాలని కమాండర్ కల్నల్ రాకేష్, లెఫ్టినెంట్ కల్నల్ లక్ష్మణ్ గణేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో 8వ బెటాలియన్ ఎన్‌సీసీలో కళాశాల స్థాయి డివిజన్ సీనియర్ వింగ్ ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు సీ సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ ఎన్‌సీసీ విభాగాల నుంచి ఎస్‌డీ, ఎస్‌డబ్ల్యూ కేడెట్స్ హాజరయ్యారు. పరీక్ష నిర్వాహకులు ఐదవ తెలంగాణ బెటాలియన్ కమాండర్ కల్నల్ రాకేష్, లెఫ్టినెంట్ కల్నల్ లక్ష్మణ్ గణేష్ మాట్లాడారు. చదువుతో పాటు ఎన్‌సీసీని ఏకకాలంలో ముందుకు నడుస్తున్నందుకు విద్యార్థులను అభినందించారు. మన దేశానికి ఈ రోజు క్రమ శిక్షణ, దేశభక్తి, సేవాగుణం కలిగిన వారు, గొప్ప ఆలోచనలతో యువత నడవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జరిగిన ఎన్‌సీసీ ప్రాక్టికల్ పరీక్షలో ఏర్పాటు చేసిన ప్రత్యేక టెం ట్స్‌లో మిలిటరీ వి భాగానికి సంబంధించిన మ్యాప్ రీడింగ్, వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్‌క్రాఫ్ట్, బ్యాటిల్, క్రాఫ్ట్, డ్రిల్‌లో పరిశీలించారు. ఈ పరీక్షలో సుబేదార్ మేజర్ కుల్‌దీప్‌సింగ్, జేసీవో జర్నల్‌సింగ్, పీఐ స్టాఫ్, లెఫ్టినెంట్ ఏ.రామకృష్ణ, రాజేశ్వరి, వివిధ కళాశాలల ఎన్‌సీసీ అధికారులు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్‌సీసీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR గలేరియా - పంజాగుట్ట | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి | PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్ | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మంత్రామాల్ - అత్తాపూర్ | సుధా - శాలిబండ | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఏషియన్ రాధిక - కాప్రా | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | స్కైమాల్ - సనత్‌నగర్ | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | మూవీమ్యాక్స్ - మౌలాలి | జె.పి.సినిమాస్ - చందానగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
CONTACT NO: 6309706910


ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి | PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట | MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ | Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి | Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | Cinepolis మంత్రామాల్- అత్తాపూర్ | Cinepolis సుధా - శాలిబండ | Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | జె.పి.సినిమాస్ - చందానగర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | షా షహెన్‌షా - చింతల్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | మూవీమ్యాక్స్ - మౌలాలి | మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTERS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి | PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట | MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ | Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి | Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | Cinepolis మంత్రామాల్- అత్తాపూర్ | Cinepolis సుధా - శాలిబండ | Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | జె.పి.సినిమాస్ - చందానగర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | షా షహెన్‌షా - చింతల్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | మూవీమ్యాక్స్ - మౌలాలి | మరియు మీ అభిమాన థియేటర్లలో


SRI VIJAYA FILMS

తైక్వాండో నూతన కార్యవర్గం ఎన్నిక



కార్యవర్గ సభ్యులకు ధ్రువపత్రాలు అందిస్తున్న రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 18 : తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో 33 జిల్లాల తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గాన్ని ఆదివారం గద్వాల పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తైక్వాండో ఫెడరే షన్ ఆఫ్ ఇండియా ఎన్నికల పరిశీలకుడిగా అచ్యుత్ రెడ్డి, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఏ.శరత్‌చంద్ర, అడ్వకేట్‌లు వ్యవహరించారు. నూతన రాష్ట్ర అధ్యక్షుడి ముఠా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కే. శ్రీహరి, టెక్నికల్ చైర్మన్‌గా వెంకటస్వామి, టెక్నికల్ డైరెక్టర్లుగా మల్లికార్జున గౌడ్, రామాం జనేయులు, కోశాధికారిగి సంతోష్, తెలంగాణ స్టేట్ ఆఫీస్ సెక్రటరీగా రాజ్ కుమార్, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.







సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు

- జోగుళాంబ గద్వాల జిల్లాలో 203 పనులకు రూ.9.27 కోట్లతో అనుమతులు
- గత ఏడాది 824పనులకు రూ.42.57 కోట్లు

గద్వాల, ఫిబ్రవరి 18 : ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం ప్రతీ ఏడాది జరుగుతోంది. కూలీలకు ఉపాధి కల్పిస్తూనే, శాశ్వత పనుల కోసం మెటీరియల్ కాంపోనెంట్ కింద 40 శాతం నిధులు ఖర్చు చేసుకోవచ్చు. వీటిని గ్రామ పంచాయతీల పరిధిలో శాశ్వత పనుల కోసం ఖర్చు చేస్తున్నారు. అలాగే సీసీ రోడ్ల నిర్మాణం కోసం పంచాయతీరాజ్‌కు కూడా ఈ నిధులను కేటాయిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది జోగుళాంబ గద్వాల జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణానికి మొదటి విడుతగా రూ.9.27 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇందులో గద్వాల నియోజకవర్గంలో 90 పనులకు రూ.4.16 కోట్లు, అలంపూర్ నియోజకవర్గంలో 113 పనులకు రూ.5.11కోట్లు మంజూరయ్యాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు నిధులను ఈ ఏడాది మార్చి 31వ తేదీలోగా ఖర్చు చేయాల్సి ఉంటుంది.



గద్వాల మండలం వీరాపురంలో సీసీ రోడ్డు నిర్మించాల్సిన ప్రదేశం

గత ఏడాది ఎక్కువ ఖర్చు

కానీ గత ఏడాది ఎన్నికల సమయం కావడంతో రాష్ట్రప్రభుత్వం ఎక్కువ నిధులను ఖర్చు చేసింది. జిల్లాలో 824 పనులకు రూ. 42 కోట్ల నిధులను సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపయోగించింది. అందులో 693 సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.33.54 కోట్లు ఖర్చు చేసింది. అయితే మెటీరియల్ రేషియో కంటే ఎక్కువ నిధులు విడుదల చేసే అవకాశం లేకపోవడంతో రూ.19.33 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ పనులు చేపట్టిన అప్పటి సర్పంచులు, కార్యకర్తలు బిల్లుల మంజూరు కోసం ఎదురు చూస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నిబంధనల మేరకు నిధులు ఖర్చు చేయాలని ఆదేశిస్తూ, జిల్లాకు మొదటి విడుతగా రూ.9.27 కోట్లకు అనుమతులు వచ్చాయి. మరో ఐదు కోట్ల రూపాయల నిధులు కావాలని ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదించారు.

మండలాల వారీగా మంజూరైన నిధులు

గద్వాల	(రూ.లక్షల్లో)	అలంపూర్	(రూ.లక్షల్లో)
గద్వాల	104.75	అయిజ	95.00
ధరూర్	56.50	ఇటిక్యాల	110.00
గట్టు	102.00	మానవపాడు	35.00
కేటీదొడ్డి	50.25	రాజోలీ	80.00
మల్దకల్	102.50	ఉండవెల్లి	63.00
		వడ్డేపల్లి	65.00
		అలంపూర్	63.00



గడువు తక్కువ ఉండటంతో హడావిడి

ప్రతీ ఏడాది మార్చి నెలకు కొద్దిరోజుల ముందే సీసీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు వస్తుండటం అధికారులను ఉరుకులు పెట్టిస్తున్నది. సీసీ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసే క్రమంలో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి. మార్చి 31 నాటికి సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి, ఎంబీ రికార్డులు కూడా సిద్ధం చేయాల్సి ఉంటుంది. అప్పుడే కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తున్నది. వారే పనులకు తీర్మానాలు చేయాల్సి ఉంటుంది. ఉపాధి హామీ కూలీలతో కొంత మేర పనులు చేసిన తర్వాత, బిల్లులు జనరేట్ అవు తాయి. అప్పుడే రోడ్ల నిర్మాణం ప్రారంభం అవుతాయి. ఇంత తక్కువ సమయం ఉన్నా, గత ఏడాది బిల్లులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ సీసీ రోడ్ల పనులు చేపట్టేందుకు నాయకులు, కార్యకర్తలు ముందుకొస్తున్నారు.

నేటి నుంచి లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు
- ఫిబ్రవరి 24న రథోత్సవం
- ఉచిత బస్సు సౌకర్యం ఉండటంతో జాతరకు పెరగనున్న భక్తులు

మహబూబ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 18 : పేదల తిరుపతి మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేటి నుంచి 45 రోజుల పాటు వరకు నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఈనె 24న తేరు (రథోత్సవం) కార్యక్రమం ఉంటుంది. బ్రహ్మోత్సవాలను గతంకంటే వైభవంగా నిర్వహించేందుకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం

బ్రహ్మోత్సవాలు జరిగేది ఇలా...

ఈనెల 19న తిరుచ్చిసేవ, 20న గజవాహన సేవ, 21న హంసవాహనసేవ, 22న సూర్యప్రభ వాహన సేవ, 23న ప్రభోత్సవం, హనుమవాహనసేవ, 24న గరుడ వాహన సేవ, (తేరు)రథోత్సవం, 25న అశ్వవాహన సేవ, 26న శేషవాహనంపై స్వామివారి దర్బారుసేవ, మార్చి 2న శేషవాహన సేవ 8న మహ శివరాత్రి సందర్భంగా సేవలు ఉంటాయి.

ఏర్పాట్లు పూర్తి

మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కావడంతో భక్తులు ఎక్కువగా వస్తారని అంచనా వేస్తూ అందుకు తగ్గట్లు ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. రంగులు అద్దడంతో పాటు, విద్యుద్దీపాలంకరణతో ఆలయాన్ని తీర్చిదిద్దారు. స్వామివారి దర్శనానికి క్యూలైన్లు, కోనేరు వద్ద చుట్టూ బారికేడింగ్ ఏర్పాటు చేశారు. కల్యాణకట్టను ఏర్పాటు చేయడం ద్వారా భక్తులకు అసౌకర్యం లేకుండా చేశారు. భక్తులకు స్నానాలకు ఇబ్బందిలేకుండా షవర్లు, నల్లాలు ఏర్పాటయ్యాయి. రామసదనంలో భక్తులకు అందుబాటులో అద్దెచెల్లించడం ద్వారా 18 గదులు అందుబాటులోకి వచ్చాయి. దాసంగం షెడ్లు, విశ్రాంతి షెడ్లు అందుబాటులో ఉన్నాయి. ప్రసాదాల కౌంటర్‌ను కొండపైన కాకుండా తేరు ప్రాగణంలో నూతనంగా నిర్మిస్తున్నారు. భక్తులకు లక్ష్మీవేంటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతీ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులకు అనారోగ్య సమస్య తలెత్తితే అత్యవసర చికిత్స కోసం 4 హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని రూరల్ సీఐ గాంధీ నాయక్ తెలిపారు. అదే విధంగా బ్రహ్మోత్సవాలలో ప్రధాన కార్యక్రమాలైన, ప్రభోత్సవం, రథోత్సవం (తేరు) జరిగే 23, 24 తేదీలలో కూడా భారీ బందోబస్తును ఏర్పాట్లు చేస్తునట్లు ఆయన తెలిపారు. మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం మహబూబ్‌నగర్ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ సుజాత తెలిపారు.



కోనేరు సమీపంలో చలువ పందిళ్లు వేస్తున్న కార్మికులు

కనులపండువగా జరుపుతాం



మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను కనుల పండువగా నిర్వహించాలని నిర్ణయించాం. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం వినియోగించుకొని అత్యధికంగా మహిళాభక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నది. కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించాం. అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రథోత్సవానికి భారీగా భక్తులు తరలిరానుం డడంతో ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించాలి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాం. నేను కూడా మన్యంకొండను సందర్శించి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలిస్తా.

- యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే మహబూబ్‌నగర్

యువతి అదృశ్యం

ఎర్రవల్లి,ఫిబ్రవరి 18: ఎర్రవల్లి మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతి అదృశ్యమైంది. కోదండాపురం ఎస్‌ఐ రజిత తెలిపిన వివరాల ప్రకారం.. గత వారం రోజుల క్రితం తన సోదరి ఊరుకి వెళ్తానని చెప్పిన యవతి అక్కడికి వెళ్లకపోవడంతో ఆచూకీ లభించలేదు. దీంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల: మండలంలోని ఓ గ్రామంలో ఓ యువతి ఈ నెల 14వ తేదీ నుంచి కనిపించడంలేదంటూ సదరు యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేస్తున్న ఆ యువతి అనారోగ్యం కారణంగా ఈ నెల 14న స్వగ్రామానికి వచ్చింది. అదే రోజు మధ్యాహ్నం ఆసుపత్రికి వెళ్తున్నాని చెప్పి వెళ్లిందని, తిరిగి ఇంటికి రాలేదని పేర్కొన్నారు. యువ తి ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేశాడని సీఐ పేర్కొన్నారు.

మహాశివరాత్రికి మహాకుంభాభిషేకం

అలంపూర్, ఫిబ్రవరి 18: ఐదవ శక్తి పీఠం అలంపూర్ శ్రీజోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి రోజున మహాకుంభాభిషేకం జరపాలని ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, ఈవో పురంధర్‌కుమార్ పాలక మండలి సభ్యులను కోరారు. పన్నెండు సంవత్సరాలకు ఒక సారి జరగాల్సినటువంటి మహా కుంభాభిషేకాలను ఇక్కడ చాలా కాలంగా నిర్వహించడం లేదని, దైవిక శక్తి పునరుత్థానం కోసం మహా కుంభాభిషేకం జరపాలని సూచించారు. దాంతో ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

- డ్రైవర్‌పై కేసు నమోదు

ఎర్రవల్లి, ఫిబ్రవరి 18: ఎర్రవల్లి మండల కేంద్రంలోని శనివారం అర్ధరాత్రి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఇటిక్యాల ఎస్‌ఐ వెంకటేష్ తెలిపారు. ఎస్‌ఐ కథనం ప్రకారం.. కొండాపేట నుంచి ఎర్రవల్లికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను గమనించిన పోలీసులు పట్టుకొని విచారించగా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ సింగోటంపై కేసు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

అలంపూర్ జోగుళాంబ ఆలయాల్లో భక్తుల రద్దీ

అలంపూర్, ఫిబ్రవరి 18: ఐదవ శక్తి పీఠం అలంపూర్ శ్రీజోగుళాంబదేవి బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాలను భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అలంపూర్‌కు చేరుకున్నారు. జోగుళాంబదేవి అమ్మవారికి కుంకుమార్చన, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో అభిషేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కృష్ణానది సమీపంలోని పాపనాసిని ఆలయాలు కూడా సందర్శించారు. ఆలయానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం బ్రహ్మేశ్వర స్వామి నిత్యాన్నదాన సత్రంలో ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేసినట్లు సత్రం ఇన్‌చార్జి ప్రదీప్‌కుమార్ తెలిపారు.



జోగుళాంబదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మోడల్ గ్రామ పంచాయతీలు

- వనపర్తి జిల్లాలో 96 జీపీలకు నూతన భవనాలు మంజూరు
- ఇప్పటికే 21భవనాలు ప్రారంభం - రూ.20 లక్షలతో భవన నిర్మాణం



గోపన్‌పేట నూతన గ్రామ పంచాయతీ భవనం

మదనాపురం, ఫిబ్రవరి 18 : గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యాలయాలది కీలక పాత్ర. పంచాయతీలో కార్యదర్శి, సర్పంచు, వార్డు సభ్యులు, పారిశుధ్య కార్మికులు నిత్యం గ్రామాల్లో అభివృద్ధిని, సమస్యలను పర్యవేక్షిస్తారు. అలాంటి జీపీ భవనాలు ఇరుకు గదులలో ఉండటంతో గ్రామసభ పెట్టుకోవడానికి ఇబ్బందిగా ఉండేది. అంతేగాక సర్పంచు, పంచాయతీ కార్యదర్శికి వేర్వేరుగా గదులు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గత సంవత్సరం పైసమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జిల్లాలో 96 నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వీటిని ఉపాధి హామీ నిధుల నుంచి సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించాలని సూచించింది. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా జిల్లాలో ఇప్పటివరకు 21 పంచాయతీ భవనాలు ప్రారంభం కాగా.. మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయి.

భవనాల్లో వసతులు

నూతన పంచాయతీ భవనంలో సర్పంచు, కార్యదర్శి వేర్వేరుగా ప్రత్యేక గదులు నిర్మిస్తున్నారు. వీటితో పాటు, సమావేశపు హాల్, కామన్‌హాల్, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు తదితర అన్ని వసతులతో నిర్మాణాలను చేపట్టారు. అంతేగాక ఎల్‌ఈడీ విద్యుత్ బల్బులు, మార్బుల్స్‌ను వాడుతున్నారు. పనుల కోసం కార్యాలయాలకు వెళ్లే ప్రజలు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను కలుసుకునేందుకు సులువుగా ఉంటుంది. మీటింగ్ హాల్, గ్రామసభ, వార్డు సభ్యుల మీటింగ్, కామన్‌హాల్, నిర్వహించేందుకు అనువుగా భవనాలను నిర్మిస్తున్నారు. ఆధునాతన భవనాల నిర్మాణాలతో పంచాయతీలు గ్రామాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

అధునాతనంగా భవనం...



గ్రామంలో నిర్మించే పంచాయతీల నూతన భవనంలో అన్ని వసతులు ఉన్నాయి. గతంలో కేవలం రెండు గదులు ఉండడంతో సమావేశాలకు ఇబ్బందిగా ఉండేది. సర్పంచు, కార్యదర్శులకు ప్రత్యేక గదులు కేటాయించడం వారికి గౌరవాన్ని పెంచేవిధంగా ఉంది. ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంది.

- అంజియాదవ్, మాజీ సర్పంచు, గోపన్‌పేట

పనులు పూర్తి కావాలని ఒత్తిడి తెస్తున్నాం



నిర్మాణ దశలో ఉన్న భవనాలను పూర్తి చేయడానికి సంబంధిత కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెస్తున్నాం. వీలైనంత త్వరగా జీపీ భవనాలను ప్రజలకు అందుబాటులో తెస్తాం. దానికి తగ్గట్టుగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

- నరేష్, ఏఈ, పంచాయతీరాజ్

మార్కెట్‌లో మరుగు.. కరువు

- రోజుకు రెండు వందల మంది రైతుల రాక
- ఒకట్రెండు రోజులు అక్కడే ధాన్యానికి కాపలా
- ఒంటికి, రెంటికి ఇక్కట్లు, మార్కెట్లో మరుగుదొడ్లు నిరుపయోగం
- రూ.అరకోటి నిధులు నిష్ఫలం

పాలమూరు, ఫిబ్రవరి 18 : మహబూబ్‌నగర్ మార్కెట్‌కు ప్రతీరోజు రెం డువందల మంది రైతులు వివిధ రకాల ధాన్యం తీసుకొని వస్తా రు. ఈరోజు మార్కెట్‌కు ధాన్యం తెచ్చినా, వ్యాపారులు మరు నాడు సరుకును పరిశీలించి ధర నిర్ణయిస్తారు. అంత వరకు రైతులు మార్కెట్‌లో ధాన్యానికి కాపలా ఉంటా రు. రైతులు కనీసం ఒంటికి, రెంటికి పోవటానికని రెండేళ్లక్రితం సుమారు రూ. అరకోటి నిధులతో మరు గుదొడ్లు నిర్మించారు. 2023 అక్టోబరు 7న మార్కెట్‌లో ప్రభుత్వ నిధులతో మధ్యాహ్న భోజనం కోసం ఉచిత భోజనశాల, వాటర్ ట్యాంక్‌తోపాటు మరుగు దొడ్లను అప్పట్లో మంత్రి ప్రారంభించారు. ఉచిత భోజనం, తాగు నీరు, మరుగుదొడ్డి నిర్మాణం చేస్తే రైతులు హర్షం వ్యక్తం చేశారు. నాటినుంచి నేటివరకు మార్కెట్ కార్యదర్శి పట్టించుకో కపోవటంతో నిర్వాహణ సరిగా లేకపోవటంతో మూతపడినవి. మరుగుదొడ్డి నిర్మాణం చేసిన స్థలంలో గోదాం సౌకర్యం కల్పించినా రైతులకు ఉపయోగపడేదని, అధికారులు ఇలా చేశారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఫిబ్రవరి 10తేదీన మార్కెట్ పాలకవర్గం పదవీ కాలం అయిపోవటంతో అధికారులదే బాధ్యతగా చూస్తున్నారు. ఉపయోగం లేకపోవటంతో ప్రతీరోజు మార్కెట్‌కు వచ్చే రైతులు మార్కెట్ బయట నిర్మించిన ప్రైవేట్ మరుగుదొడ్డికి రూ.10లు చెల్లించి పోవాల్సిన పరిస్థితి ఉంది.



మార్కెట్ యార్డులో రైతుల కోసం నిర్మించిన మరుగుదొడ్డి



నిర్మించిన మరుగుదొడ్డి

మరుగుదొడ్డి లేకపోతే ఎలా?



మార్కెట్‌కు ధాన్యం తెచ్చిన రైతులు ఒకటిరెండు రోజులు మార్కెట్‌లో ఉండాల్సి వస్తుంది. ఉచితంగా భోజనం సంగతి దేవుడెరుగు. కనీసం మరుగుదొడ్ల సౌకర్యం కల్పించకపోతే ఏమనాలి. పురుషుల సంగతేమో మహిళా రైతులు ఉంటే సహజ కృత్యాలను ఎక్కడ తీర్చుకోవాలి.

- హన్మంతు, సంగినోనిపల్లి, కోయిలకొండ మండలం

అధికారులు పట్టించుకోవాలి



మార్కెట్‌కు వచ్చే రైతులకు ఉచితంగా మరుగుదొడ్ల సౌకర్యం లేకపోతే ఎట్ల. సీజన్‌లో ప్రతీరోజు మూడు వందల మంది రైతులు, సహాయకులు వస్తుంటారు. వారందరు కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఎక్కడికి పోవాలి. అధికారులు వాటిని రెగ్యులర్‌గా మెయింటెయిన్ చేసేబాధ్యతను చూడాలి.

- సేవ్యానాయక్, గుడిమల్కాపూర్, హన్వాడ మండలం

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మునిసిపల్ చైర్మన్



సీఎం రేవంత్‌రెడ్డిని సత్కరిస్తున్న మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 18 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నూతనంగా ఎన్నికైన మహబూబ్‌నగర్ మునిసిపల్ పాలకవర్గం కలిసింది. మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్ కౌన్సిలర్లు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో జిల్లా నాయకులు కలిశారు. ఎమ్మెల్యే యెన్నం నూతన చైర్మన్, వైస్‌చైర్మన్‌ను సీఎంకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారికి సీఎం అభినందనలు తెలిపారు. ఎన్నికైన తరువాత అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సీఎంను కలిసే అవకాశం లేనందున అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో ఆదివారం మర్యాద పూర్వకంగా సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ జిల్లా విషయాలపై నేతలతో చర్చించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్‌పీ వెంకటేశ్, ఎం.సురేందర్‌రెడ్డి, సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్‌యాదవ్, జాజిమొగ్గ నర్సింహులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు



సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్

మహబూబ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 18 : బీఆర్‌ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ మండల అధ్యక్షుడు వెంకటాపూర్ శ్రీనివాస్ యాదవ్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వెళ్లి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎన్‌పీ వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, శాంతన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్న సంజీవరెడ్డి



ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

పాలమూరు, ఫిబ్రవరి 18 : ఐఎన్‌టీయూసీ జాతీయ కమిటీ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు రాములు యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంజీవరెడ్డి కృషి వల్లే ప్రపంచంలోనే ఐఎన్‌టీయూసీకి ప్రత్యేకంగా గుర్తింపు వచ్చిందన్నారు. ఆయన దేశంలోని కార్మిక వర్గాలకు మార్గదర్శకంగా నిలుస్తూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని వివరించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఐఎన్‌టీయూసీని జిల్లాలో బలోపేతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎస్‌ఆర్‌టీసీ ఎస్‌డబ్ల్యూయూ రాష్ట్ర నాయకులు విజయ్‌బాబు, డి.శ్రీనివాసులు, బి.ఎస్. జయపాల్, ప్రమోద్‌కుమార్, జీవరాజు, బాబుమియా, మహేష్‌కుమార్, ఆంజనేయులుగౌడ్, రవి, రమేష్, శ్రీనునాయక్, బాష, శీనయ్య శ్రీకాంత్, ఆసిఫ్ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల ఆణిముత్యం కర్పూరి ఠాకూర్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం ఉద్యోగులు

పాలమూరు, ఫిబ్రవరి 18 : జన నాయక్, బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయీబ్రాహ్మణుల ఆణిముత్యమని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.బాలరాజు, యం.రవిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కమిటి సమావేశంలో కర్పూరిఠాకూర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడూతు కేంద్ర ప్రభుత్వం కర్పూరిఠాకూర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వడం అభినందనీయమన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఉన్నత శిఖరాలు అధిరోహించి రెండుమార్లు బిహార్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసి సామాన్య జీవితాన్ని గడిపిన నాయీబ్రాహ్మణ ఆణిముత్యమన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి.వేణుగోపాల్, యం.రాములు, రఘు, బస్వరాజు పాల్గొన్నారు.

రామకృష్ణ పరమహంస జయంతి



రామకృష్ణ పరమహంస చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

జడ్చర్ల, ఫిబ్రవరి 18 : జడ్చర్ల పట్టణంలోని అనురాగిణి ఆశ్రమంలో రామకృష్ణ పరమహంస జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్కారభారతి ఆధ్వర్యంలో రామకృష్ణ పర మహంస చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, అనురాగిణి ఆశ్రమ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ ఆసుపత్రికి ..

ఆదాయ మార్గాలపై నజర్

- పార్కు సగభాగం తొలగించి షెట్టర్లు నిర్మించేందుకు సన్నాహాలు
- ప్యాలియేటివ్ భవనాన్ని లీజుకు ఇవ్వాలని సూచన
- క్యాంటీన్‌ను తొలగించి కొత్తగా టెండర్లు వేయాలని నిర్ణయం
- పార్కింగ్ టెండరు సైతం రద్దు
- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో తీర్మానాలు



అద్దె లేకుండా కొనసాగుతున్న క్యాంటీన్

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం), ఫిబ్రవరి 18 : జనరల్ ఆసుపత్రికి ఆదాయం వచ్చే మార్గాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రాకపోవడంతో ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ఇటీవల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు చేశారు. ఇందులో ప్రధానంగా ఆసుపత్రి ఎదుట ఏర్పాటు చేసిన పార్కు సగభాగాన్ని తొలగించి షెట్టర్లు నిర్మించాలని, ప్యాలియేటివ్ కేర్ భవనాన్ని కూడా లీజుకు ఇవ్వాలని, ఎలాంటి అద్దె లేకుండా కొనసాగుతున్న క్యాంటీన్‌ను తొలగించి టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా చెల్లించని పార్కింగ్ టెండరు కూడా రద్దు చేయనున్నారు.

ఆసుపత్రికి ఆదాయం ఎలా

ఆసుపత్రికి నిర్వహణకు సంబంధించి బడ్జెట్ కొన్నేళ్లుగా రావడం లేదు. దీంతో సీటీ స్కానింగ్‌కు రూ. 500, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కు రూ. 30 తీసుకొని రశీదు ఇవ్వాలని, తద్వారా వచ్చిన ఆదాయాన్ని మందుల కొనుగోలుకు, చిన్న చిన్న మరమ్మతులు చేయించుకోవడానికి వినియోగించుకోవాలని గతంలో కలెక్టర్ రొనాల్డ్ రోస్, హెచ్‌డీఎస్ సమావేశంలో నిర్ణయించారు. దీని ప్రకారమే కొనసాగుతోంది. కానీ, ఆ డబ్బులు కూడా సరి పోవడంలేదు. దీంతో ఆసుపత్రికి ఆదాయం వచ్చే మార్గాలపై అధికారులు దృష్టి సారించారు. ఈ మేరకు ఈనెల 11న నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ (హెచ్‌డీఎస్) సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ రవి నాయక్‌ల ఆధ్వర్యంలో పలు తీర్మానాలు చేశారు.



నిరుపయోగంగా మారిన పార్కు



ఇటీవల జరిగిన హెచ్‌డీఎస్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వృథాగా మారిన పార్కు

జనరల్ ఆసుపత్రి ఎదుట ఖాళీగా ఉన్న స్థలంలో అప్పటి ప్రజాప్రతినిధులు మునిసిపాలిటీ పార్కును ఏర్పాటు చేశారు. మొత్తం రూ. 61.70 లక్షలతో 2022 జనవరిలో నిర్మించారు. ఆ పార్కు వృథాగా మారింది. గతంలోనే ఈ పార్కు నిర్మాణం చేయకుండా ఆ ప్రాంతంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి అధికారులు వ్యతిరేకించినప్పటికీ పట్టించుకోకుండా అక్కడే నిర్మించారు. అది అప్పటి నుంచే నిరుపయోగంగా మారిపోయింది. దీంతో ఆ పార్కును కొంత తొలగించి రోడ్డు వైపు కొన్ని షెట్టర్లు నిర్మించాలని నిర్ణయించారు. తద్వారా కొంత ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందునా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి తన నిధులతో షెట్టర్లు నిర్మించేందుకు సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో పాటు రోడ్డు ముందు భాగంలో గతంలో ఉన్న ప్యాలియేటివ్ కేర్ సెంటర్ భవనం కూడా లీజుకు ఇస్తే మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందని కూడా సూచనలు చేశారు.

ఒక్కపైసా చెల్లించని పార్కింగ్ టెండరుదారు

ఆసుపత్రిలో గత రెండేళ్ల క్రితం రూ. 3 లక్షలకు పార్కింగ్ టెండరును దక్కించుకొని వాహనాలకు పార్కింగ్ వసూలు చేస్తున్నారు. అయితే రెండేళ్ల నుంచి ఆ టెండరుదారు ఒక్కపైసా కూడా చెల్లించడం లేదు. ఇప్పటి వరకు రూ. 3 లక్షల వరకు బకాయి ఉన్నారని తెలిసింది. అయినా వాహనాల నుంచి పార్కింగ్ వసూలు చేస్తున్నారు. గతంలో పలుమార్లు హెచ్చరించినప్పటికి ఏమీ పట్టించుకోకుండా అలాగే పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారు.

అద్దె చెల్లించకుండా క్యాంటీన్ నిర్వహణ

ఆసుపత్రి ఆవరణలో క్యాంటీన్, హోటళ్లు ఏర్పాటు చేసుకోవాలంటే టెండర్లు వేసి అద్దె నిర్ణయించాల్సి ఉంటుంది. ఆ వచ్చిన ఆదాయంతో ఆసుపత్రి అభివృద్ధికి వినియోగించాలని గతం నుంచే ఉంది. కాని అవేవి పట్టించుకోకుండా పార్కు పక్కన ఓ క్యాంటీన్‌ను నిర్మించారు. గతంలో ఓ ప్రజాప్రతినిధి తన బంధువులకు మహిళా సంఘం పేరుతో అప్పనంగా క్యాంటీన్‌ను ఇప్పించారు. గత కొన్నేళ్లుగా ఆ క్యాంటీన్ నిర్వాహకులు అద్దె కూడా చెల్లించడం లేదు. ఈ విషయాన్ని కూడా హెచ్‌డీఎస్‌లో ప్రస్తావించడంతో ఆ క్యాంటీన్‌ను తొలగించి కొత్తగా టెండర్లు వేయాలని నిర్ణయించారు. దీని ద్వారా కూడా కొంత ఆదాయం వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి తోడవుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు.

కలెక్టర్ నుంచి అనుమతి వచ్చింది

ఈనెల 11న నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రి రోడ్డు ముందు షెట్టర్ల నిర్మాణం, ప్యాలియేటివ్ కేర్ సెంటర్ భవనం లీజు, క్యాంటీన్ తొలగింపు, పార్కింగ్ రద్దు ప్రతిపాదనలు రూపొందించి కలెక్టర్‌కు నివేదించాం. వాటిపై కలెక్టర్ అనుమతి ఇచ్చారు. ముందుగా వాహనాల పార్కింగ్ టెండరును రద్దు చేస్తున్నాం. క్యాంటీన్‌ను కూడా తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. షెట్టర్ల నిర్మాణం, లీజు విషయంపై ఎమ్మెల్యేతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం.

- డాక్టర్ జీవన్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్

భయాన్ని తొలగించేందుకే టాలెంట్ టెస్ట్‌లు

- వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి
- పది విద్యార్థులకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు



ప్రశ్నపత్రాన్ని ఆవిష్కరిస్తున్న విజేత వెంకట్‌రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఫిబ్రవరి 18 : పరీక్షలంటే విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహించడం ఎంతో ఉపయోగపడుతాయని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివావారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ పరీక్ష జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కేంద్రాలలో నిర్వహించారు. ఈ పరీక్షకు 3,245 మంది విద్యార్థులు హాజనరైట్లు నిర్వాహకులు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. ఇందులో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ. 10,000, రెండో బహుమతి రూ.5000, మూడో బహుమతి రూ.3000తో పాటు విద్యార్థులకు షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాన్ని విజేత వెంకట్‌రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, కార్యదర్శి ప్రశాంత్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. విద్యార్థులు విద్యలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు, ఎస్‌ఎఫ్‌ఐ 15 ఏళ్లుగా ఇలాంటి పరీక్ష నిర్వహి స్తున్నదని గుర్తుచేశారు. విద్యార్థుల ఈ టాలెంట్ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నందు, భరత్, ఈశ్వర్, శ్రీనాథ్, రాధిక, రమాదేవి పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్ పరికరాల గది ప్రారంభం



గార్డెన్ పరికరాల గదిని ప్రారంభిస్తున్న పాలమూరు యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ

జడ్చర్ల, ఫిబ్రవరి 18 : జడ్చర్ల పట్టణంలోని బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాతల సహకారంతో నిర్మించిన బొటానికల్ గార్డెన్ పరికరాల గదిని ఆదివారం పాలమూరు యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ, కళాశాల ప్రిన్సిపాల్ అప్పియాచిన్నమ్మ ప్రారంభించారు. బొటానికల్ గార్డెన్‌లో ఉపయోగించే పరికరాలను భద్రపరచడం కోసం దాతలు అందించిన సహాయంతో గదిని నిర్మించినట్లు బొటానికల్ గార్డెన్ కోఆర్డినేటర్ డాక్టర్ సదాశివయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు గుమ్మకొండ వెంకట్‌రెడ్డి, నాయనపల్లి శివకుమార్, శంకర నీలకంఠ, కార్తీక్‌గౌడ్, శివకుమార్‌గౌడ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి సుభాషిణి, నందకిశోర్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, ఫిబ్రవరి 18 : ప్రతీ యువకుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆల రఘుపతిరెడ్డి, ఆల శశివర్ధన్‌రెడ్డి జ్ఞాపకార్థంతో దేవరకద్ర ప్రీమియర్ లీగ్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ యువత చదువుతో పాటు క్రీడల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తా యని, ప్రతీ ఒక్కరు క్రీడల పట్ల తప్పకుండా శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం క్రీడాకారులకు టీ షర్ట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు శ్రీకాంత్‌యాదవ్, కర్ణంరాజు, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, కొండారెడ్డి, రామకృష్ణ, యుగేందర్‌రెడ్డి, రాధాకృష్ణ, చల్మారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ పదవిపై ఆశలు



మార్కెట్ కార్యాలయం

నవాబ్‌పేట, ఫిబ్రవరి 18 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మండలంలో నామినేటెడ్ పదవుల పందేరంపై నాయకుల ఆశలు చిగురిస్తున్నాయి. పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో ఎలాగైనా నామినేటెడ్ పదవి సొంతం చేసుకోవాలన్న ఆశతో నాయకులు ఉన్నారు. ప్రభుత్వం సైతం నామినేటెడ్ పదవులు వేసెందుకు సిద్ధంగా ఉండటంతో కార్యకర్తలు సీనియర్ నాయకులు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిని కలిసి ప్రసన్నం చేసుకునెందుకు శతవిధాలా వారి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రస్తుతం నవాబ్‌పేట మార్కెట్‌కు బీసీలకు రిజర్వేషన్ కావడంతో మండల బీసీ నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అందులో మల్లేష్ యాదవ్, వెంకటయ్య, పుట్టి ఆంజనేయులు, అజహర్, యన్మనగండ్ల హమీద్, తీగలపల్లి భీమయ్య, దేపల్లి వెంకటేష్ గౌడ్, మాజీ చైర్మన్ నర్సింహాచారి తదితరులు పోటీలో ఉన్నట్లు తెలిసింది. మండల ఇన్‌చార్జి జనుంపల్లి దుశ్యంత్‌రెడ్డి, ఎమ్మెల్యేను కలవాలని వారికి సూచించినట్లు సమాచారం. దీంతో ఎంపిక సమస్యగా మారే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

నేడు గోపన్‌పల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

దేవరకద్ర, ఫిబ్రవరి 18 : మండల పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో సోమవారం ఉదయం ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బుచ్చన్న ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామంలో నూతనంగా ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలలకు ఉచిత కరెంటు ఇవ్వాలి : పీఆర్టీయూ

నవాబ్‌పేట, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం ఉచిత కరెంటు ఇవ్వాలని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతిసింగ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో ఉచిత కరెంటు లేక నెలనెల బిల్లులు తడిసి మోపెడవుతున్నాయని, ప్రభుత్వం ఈవిషయం గమనించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. పాఠశాల గ్రాంట్ నుంచి ప్రతీ నెల బిల్లులు కట్టడం వల్ల పాఠశాలల్లో కనీస వసతులు కల్పించలేకపోతున్నట్లు తెలిపారు.

మార్కెట్‌కు తరలి వస్తున్న వేరుశనగ



భారీగా వచ్చిన వేరుశనగ

నవాబ్‌పేట, ఫిబ్రవరి 18 : మండల కేంద్రంలోని బాలాజీ మార్కెట్‌కు ఆదివారం నవాబ్‌పేట, బాలానగర్, జడ్చర్ల, రాజాపూర్, చౌడాపూర్, కొందుర్గు, చౌదరిగూడెం తదితర మండలాల నుండి వేరుశనగ భారీగా తరలివచ్చింది. మార్కెట్‌లో క్వింటా వేరుశనగకు రూ. 7819 ధర పలకగా మొత్తం 2609 క్వింటాళ్ల వేరుశనగ వచ్చినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. అయితె మార్కెట్ అధికారులు, వ్యాపారులు కుమ్మకై తమ పంటకు గిట్టుబాటు ధర చెల్లించడం లేదని పలు గ్రామాల రైతులు ఆరోపించారు. ఈ సీజన్ బాదేపల్లి, దేవరకద్ర, మహబూబ్‌నగర్ మార్కెట్లలో ఎక్కువధర రాగా నవాబ్‌పేటలో మాత్రం ఆశించిన స్థాయిలో తమకు గిట్టుబాటు ధర రావడం లేదన్నారు.

బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అడ్మిషన్లకు అవకాశం

● అపరాధ రుసుం లేకుండా ఈనెల 29 వరకు గడువు

● రీజినల్ కోఆర్డినేటర్ సత్యనారాయణగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణగౌడ్

మహబూబ్‌నగర్ విద్యా విభాగం, ఫిబ్రవరి 18 : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహిస్తున్న స్టడీ సెంటర్‌లో పీజీకి సంబంధించి 12 కోర్సులు, డిగ్రీ కోర్సులు నిర్వ హిస్తున్నట్లు రీజనల్ కోఆర్డినేటర్ సత్యనారాయణగౌడ్ తెలిపారు. ఆదివారం స్టడీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహ బూబ్‌నగర్ స్టడీ సెంటర్‌లో ఇప్పటికే పీజీ మొదటి సంవత్సరానికి సంబంధించి 1652 మంది అభ్యర్థులు పీజీ కోర్సులలో చదువుతున్నారని, ద్వితీయ సంవత్స రానికి సంబంధించి 1500 మంది విద్యార్థులు చదువు తున్నట్లు తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మీడి యంలో 12 కోర్సులు కొనసాగుతున్నాయని తెలిపారు. యూజీ కోర్సులకు కూడా 2500 పైగా విద్యార్థులు వివిధ కోర్సులలో చదువుతున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది అడ్మిషన్ కోసం ఈ నెల 29 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌ద్వారా ఫీజు చెల్లించి అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి వార్షిక పరీక్షలు కూడా మే నెలలో పీజీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఉద్యోగులు రాఘువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ పలకరింపు



పూర్వ విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఫిబ్రవరి 18 : జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీ లోగల సర్వేపల్లి రాధా కృష్ణ విద్యానికేతన్ పాఠశాలలో 2012-2013 లో పదవ తరతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. ఈ సందర్భంగా అప్పట్లో చదువుకున్న వారంతా ఒకేదగ్గర కలుసుకోవడంతో ఆత్మీయంగా పలకరిం చుకుంటూ గత జ్ఞాపకలను నెమరు వేసుకున్నారు. అప్పటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. అప్పట్లో చదువుకున్న వారంతా చాలామంది వివిధ హోదాలో ఉన్నత స్థాయిలో ఉండటం పట్ల ఒకరికొకరు ఎంతో సంతోషపడ్డారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల చైర్మన్ భూపతిరావు, కరస్పాండెంట్ శైలజ, మేనిజింగ్ డైరెక్టర్ ఎండీ అతహర్, హెచ్‌ఎం అశోక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.